మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 6 ఏప్రిల్ 2025 పేజీలు 8

# మహనీయుల ఆశయసాధనకు కృషి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- కులాంతర వివాహాలు చేసుకున్న 6 జంటలకు రూ.2.5లక్షల ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాల పంపిణీ
- విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయి సాధ్యం
- ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** దళితుల,మహిళల అభ్యున్నతి, సామాజిక న్యాయం,సమాన అవకాశాల కోసం నిరంతరం పోరాడిన డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం డా బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ ఆడిటోరియం లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డా .బి.ఆర్. అంబేద్కర్,డా.బాబు జగ్జీవన్ రామ్ లాంటి ఎందరో మహనీయులు పోరాటం కృషి ఫలాలు మనం అనుభవిస్తున్నాం అన్నారు. ఆనాడు అంటరాని తనం ,అస్పృశ్యత బలంగా ఉన్న సామాజిక పరిస్థితుల మధ్య బీహార్ రాష్ట్రం లో మారుమూల గ్రామం లో జన్మించి అత్యున్నత పదవులు అలంకరించారని అన్నారు.అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పని చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. కేంద్ర మంత్రిగా కార్మిక శాఖ, రవాణా శాఖా,,ఆహార, వ్యవ సాయ శాఖ,రక్షణ శాఖ,,రైల్వే శాఖ,కమ్యునికేషన్ శాఖ,భారత ఉప ప్రధానిగా కీలక పదవులు నిర్వహించారని అన్నారు. 1971 భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ఆయన బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారని అన్నారు.1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం చూపారని అన్నారు.రాజ్యాంగ సభలో కీలక సభ్యునిగా అనేక సమావేశాల్లో చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు చాలా సమస్యలు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు, గిరిజనులు, బడుగు వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు రూపొందించి, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.దళితులకు భూపంపిణీ, ఉద్యోగ అవకాశాల కల్పన,ఆర్థిక అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేశారని అన్నారు.ఇంకా చాలా చేయాల్సింది ఉందని అన్నారు. జిల్లాలో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా

మిగతా 2లో







# పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** పేద ప్రజల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మండలంలోని కీమ్యాతాండలో శనివారం గిరిజనులతో కలిసి కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి భోజనం చేసి మాట్లాడారు. గతంలో పంపిణీ చేసి దొడ్డు బియ్యం ప్రజలు తినకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడం కాకుండా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రతి సంక్షేమ పదకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీలో ఎవ్వరైనా ఆక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని సూచించారు.

మిగతా 2లో

# ఇందిరమ్మ నమూనా గృహా పరిశీలన

- కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ (నమూనా గృహాన్ని) సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు.వారితోపాటు డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు ఉన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిచారు. అదేవిధంగా గద్వాల టౌన్ అంబేద్కర్ నగర్ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 1908 ఏప్రిల్ 5న బీహార్ లో జన్మించారు. చిన్న వయసులోనే కార్మికశాఖ మంత్రిగా పని చేశారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం పోరాటం చేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు.అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారతదేశం గర్వించదగ్గ ధళిత నాయకులు సంఘసంస్కర్త అని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పని చేసినప్పుడు హరిత విప్లవానికి శ్రీకారం చుట్టారు. 1977 నుండి 1979 వరకు దళితులు లో తొలి ఉప ప్రధానిగా పని చేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ మురళి , నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ శ్రీను, నరహరి గౌడ్, షుకుర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు, అజయ్, ఆలూరు రామయ్య శెట్టి, వెంకటన్న, రిజ్వాన్, కురుమన్న, ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు, దౌలన్న, తుమ్మల నర్సింహులు , అన్వర్, విజయ్, శంకర్, గంగాధర్ గౌడ్, పవన్ యాదవ్, పరుశురాముడు, గువ్వల గోపాల్, కిరణ్, మన్యం, యం.కె.ప్రవీణ్, మోహన్ యాదవ్, షాషా , బాలాజీ, మొయినుద్దీన్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
ఆదివారం
6 ఏప్రిల్ 2025

## పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం భోజనం చేస్తూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసి సన్నబియ్యంతో వండిన అన్నం ఎలా ఉందని గిరిజన మహిళలను అడుగ్గా చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సామ యాదయ్య, కాంగ్రెస్ నాయకులు హరీష్ రెడ్డి, రామచందర్ నాయక్, హర్యానాయక్, మార్కెట్ డైరెక్టర్ వాల్యానాయక్, మాన్యనాయ బిక్, మండల అధ్యకుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, కూచకుళ్ల వెంకట్ రెడ్డి, వెంకటస్వామి, అమర్ నాయక్, వీరేందర్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం తోనే గ్రామాలు శుభ్రం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న వీధులలో సిసి రోడ్లు పూర్తి చేయడం వలన గ్రామాలు శుభ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న అనంతపూర్ గ్రామపంచాయతీలోని ఎన్ఆర్ ఈ జీఎస్ నుంచి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పీ ఆర్ ఎ ఈ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము నాయక్, రవి నాయక్, పి శేఖర్ ,రామస్వామి, రామకృష్ణ , కేశవులు, వెంకటయ్య, చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారుడు శంకరయ్య కుటుంబానికి 6 లక్షల చెక్ పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా పనిచేస్తూ మరణించిన సామాజిక ఉద్యమకారుడు శంకరయ్య కుటుంబానికి టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో 6 లక్షల చెక్కు అందజేశారు. శనివారం ఆర్విఎం సమావేశపు హాల్లో జరిగిన శంకరయ్య సంస్మరణ సభ లో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జీవి నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు కే జంగయ్య తుల మీదుగా కుటుంబ సంక్షేమ నిధి శంకరయ్య కుటుంబానికి అందజేశారు. సంఘానికి శంకరయ్య అందించిన సేవలను కొనియాడారు. టీఎస్‌యుటిఎఫ్ సభ్యుల అకాల మరణం చెందిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనుటకు గత రెండు సంవత్సరాలుగా 38 కుటుంబాలకు 6 లక్షలు ఇచ్చి ఆదుకున్నామన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కిష్టయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి,ఆర్. నర్సిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్ ,జిల్లా ఎఫ్. డబ్ల్యు.ఎఫ్. జిల్లా కన్వీనర్ డి.అజయ్,జిల్లా కార్యదర్శులు మన్యం, వేణుగోపాల్, హేమంత్ కుమార్, కిష్టానాయక్ వెంకటయ్య,సుదర్శన్,జయంతి, ఖాదరయ్య జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.శివరాజ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామచంద్రమూర్తి జయంతి., సీతారాముల కళ్యాణ మహోత్సవ పర్వదినం., శ్రీరామనవమి సందర్భంగా నారాయణ పేట జిల్లా బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు మాజీ శాసనసభ్యుడు ఎస్.రాజేందర్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. అన్యోన్య దాంపత్యానికి పుణ్యదంపతులైన సీతారాములు ఆదర్శనీయులని తెలిపారు. సీతారాముల కరుణకటాక్షాలు ప్రజలపై ఉండాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలే, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని భద్రాద్రి సీతారామచంద్రులను ప్రార్థిస్తున్నాను అన్నారు.

# శ్రీరామనవమికి ముస్తాబోతున్న బుద్ధారం గండి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయస్వామి ఆలయం లో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి శ్రీరామనవమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 6 గంటలకు సీతారామచంద్రస్వామి వారికి అభిషేకం 11 గంటలకు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ 12 గంటల ఐదు నిమిషాలకు సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడనని కార్యనిర్వాహకులు తెలిపారు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు రథోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కార్యనిర్వహణ అధికారి రామేశ్వర శర్మ చైర్మన్ పెంటారావు తెలిపారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరు అని కోరారు.

## ఏఐటీయూసీ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణ యాదవ్ : సురేష్ ఎన్నిక





**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభల్లో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి కృష్ణ యాదవ్, పి సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలు ముగింపులో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ మాట్లాడారు.మోడీ ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటం చేయాలను సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను చిన్న చూపు చూస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఎన్నికైన ఏఐటీయూసీ మహబూబ్ నగర్ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కోట కదిరి నరసింహ,డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఆంజనేయులు, కోశాధికారిగా ఎం.మధుసూదన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులుగా అమర జ్యోతి,బి.చెన్నయ్య ,రంగన్న,పద్మ,జిల్లా సహాయ కార్యదర్శులుగా జి.మొగులన్న,యస్.దేవానంద్, జే.నరసింహ,ఏ.యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులుగా నరసింహ, గోపాల్ నాయక్, సాయి ప్రకాష్ శ్రీనివాసుల,రాములు (రాజాపూర్) నరసింహ, ఆంజనేయులుహరి లతో పాటు మరో ఏడు మంది ఉన్నారు.

## చిట్యాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని 36, 37వ రేషన్ షాపులలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సామాన్యులకు, సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి 1,59,353 తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవికిరణ్, రఘుపతిరావు ,విజయ్ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయసాధనకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ హాస్టళ్ల లో,గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు అభివృద్ధి, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు, రిపేర్లు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు జిల్లాలో రాజీవ్ యువ వికాసం ఎస్.సి.యువత కు ఆర్థిక తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువత ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చ,ని ఆన్లైన్ తో పాటు నేరుగా కూడా దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు నింపి సమర్పించవచ్చని తెలిపారు బ్యాంకు ద్వారా కూడా ఇబ్బందులు లేకుండా రుణమందించేందుకు బ్యాంకర్ల తో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 10 శాతం యూనిట్ లు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు,త్వరలో సమావేశం. నిర్వహించనున్నట్లు తెలిపారు భూ సమస్యల గురించి ప్రత్యేకంగా ఒక రోజు అదనపు కలెక్టర్ ద్వారా ప్రజా సంఘాల నాయకులు విన్నపాలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు ఎస్సీ కుల సంఘాలు నాయకులు సమావేశంలో తెలిపిన సమస్యలను జిల్లా ఎస్పీ,జిల్లా యంత్రాంగం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ ,మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని వారి జీవిత చరిత్రలు, సాహిత్యం, మంచి పుస్తకాలను కూడా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు చదువు తొలిమెట్టని, ఏ రంగంలో రాణించాలన్న చదువు ద్వారానే సాధ్యమని విద్యార్థులకు ఆమె తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన సామాజిక విప్లవ నాయకుడు అని అన్నారు ఆయన ఆలోచనలు,దూర దృష్టి తో దేశంలో ఎన్నో కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా సమగ్ర సామాజిక, ఆర్థిక రాజకీయ,ఉపాధి సర్వే చేపట్టి సమాజ మార్పుకు నాంది పలికినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, జాతీయ మాల మహానాడు నాయకులు మంత్రి నరసింహయ్య తెలంగాణ దక్షిణ ప్రాంత ఎం.ఆర్పి.ఎస్ నాయకులు మల్లెపోగు శ్రీనివాస్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బోయపల్లి నరసింహులు తెలంగాణ దళిత క్రిస్టియన్ క్రిస్టియన్ దండోరా నాయకులు మామిడి శామ్యూల్, జాతీయ మహిళల ఐక్యవేదిక అధ్యక్షులు కూచిమి లక్ష్మణ్, కె.వి.పి.ఎస్.నాయకులు కుర్మయ్య,ఎం. ఈ . ఎఫ్ నాయకులు యాదయ్య, షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ఇంచార్జీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి డి.జానకి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత : గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది అని, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం మన్సూర్ పల్లి, జంగం రెడ్డిపల్లి, గండీడ్ గ్రామాలలో ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉషన్న, కొండారెడ్డి, చెన్నారెడ్డి, కొమిరె తిరుపతయ్య,కోస్గి తిరుపతయ్య, గుముడాల చెన్నయ్య, దస్తయ్య, తిరుపతయ్య, కోస్గి శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం




**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యూనిట్-1,2 ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంపులో భాగంగా శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎస్సై నరేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల హనుమాన్ల గడ్డ బొడ్రాయి ప్రాంతము రామాలయ దేవాలయ ప్రాంగణం శుభ్రం చేశారు ప్రోగ్రాం ఆఫీసర్ పోతురాజు శ్రీనివాస్ యువ రూప లక్ష్మి లు మాట్లాడుతూ విద్యార్థి దశ సామాజిక సేవ అనే ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు విద్యార్థి దశలోనే సామాజిక అంశాలపై మూడ విశ్వాసాలు నమ్మకాలపై బాల్య వివాహాలు వంటి అనర్థాలపై విద్య దాని ప్రాధాన్యత పై వాలంటీర్స్ కి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై 45 రోజుల పాటు కమిటీలు వేస్తూ, వారోత్సవాలు, జరపాలని నిర్ణయం : అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, అఖిలపక్ష ఐక్యవేదిక రిజిస్టర్ అయి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలపై వినూత్నంగా వారోత్సవాలు జరిపాలని నిర్ణయించడం జరిగిందని, ఇంతకుముందు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పేవారని, ఇకనుండి ప్రజల వద్దకే పోయి సమస్యలను స్వీకరించి వార్డు, ఊరు, మండలం, జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని, ప్రజలు చెప్పే సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అవి పరిస్కారమయ్యే వరకు పోరాడుతామని, ఇప్పటివరకు మాపై జరిగిన దాడులు సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపై ఎవరైనా మాపై దాడులు చేయాలని చూస్తే ప్రజల సమక్షంలోని ఎదుర్కొంటామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, పుట్టపాక బాలు,పాషా,కుమార్, శ్రీనివాసులు, సురేష్, రాముడు, కృష్ణయ్య, నాగరాజు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజ్వారంలో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆదివారం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రౌండ్ దాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నట్లు క్రికెట్ క్రికెట్ మేనేజ్మెంట్ తెలియజేశారు. ఈ టోర్నమెంట్ కు ఆసక్తిగల క్రీడాభిమానులకు తెలియజేయడం ఏమనగా, మీ యొక్క టీం పేర్లు నమోదు చేసుకొని టోర్నమెంట్ ను విజయవంతం చేయగలరని మేనేజ్మెంటు వెంకటేష్, ప్రవీణ్ చింటూ, ప్రసాద్ తెలిపారు.

# గుమ్మడి నర్సయ్యకు అవార్డు, సన్మానం నగదు పురస్కార ప్రదానం

## - తన జీవితమంతా ప్రజలతోనే : ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు నిర్మలాదేవి నారాయణ రావుల జీవన సాఫల్య పురస్కార కార్యక్రమం కమ్యూనిస్టు యోధుడు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రాజకీయ ప్రస్థానం ఆయన త్యాగం పోరాటం నిరాడంబరత చిత్తశుద్ధి ప్రజలతోనే నేటికీ జీవితం కొనసాగిస్తున్న స్ఫూర్తి ఆదర్శనీయమని శాసన మండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో సి.ఎన్.ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారాన్ని గుమ్మడి నర్సయ్యకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సిపిఐ సిపిఎం నాయకులు భాస్కర్ రావు దంపతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్యను శాలువతో సత్కరించి మెమొంటో,25000 నగదును సన్మాన పత్రాన్ని అందచేశారు. ఈ సభకు చింతలలపల్లి .భాస్కర్ రావు సభాధ్యక్షత వహించారు.ఈసభలో ఎమ్మెల్సీ దామోదర రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుగా ఆయన జీవితం అంకితం చేశాడని ఆయన ప్రజలకు చేస్తున్న సేవ జనాదరణ అభినందనీయమని నేటి యువతే కాకుండా ప్రజా జీవితంలో అందరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. కీర్తి శేషులు సి. నారాయణ రావు తన రాజకీయ జీవితానికి మొదటి దశలో బాసటగా నిలిచి వారి కుటుంబమంతా అండగా నిలిచిందని అన్నారు.తల్లి తండ్రులను స్మరిస్తూ అవార్డు నెలకొల్పడం నేటీరోజుల్లో చాలా అరుదైన విషయమని అన్నారు. అవార్డు గ్రహీత గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నా సేవల్ని నా జీవితాన్ని గుర్తించి సి.ఎన్.ఆర్ విద్యాసంస్థల తరుపున అవార్డు ఇవ్వటం గర్వకారణమని అన్నారు.తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ ఇల్లెందు ప్రజల గొంతుకగా నిస్వార్థ సేవ చేస్తానని ఆదీవీసీల హక్కులకోసం జనంతోనే జీవిస్తూ సమసమాజం కోసం పేదరిక నిర్మూలనకోసం కూలిరేట్లకోసం గిట్టుబాటు ధరలకోసం పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం పోడుభూముల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీ గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. కమ్యూనిజం పోయిందని బాధపడాల్సిన అవసరం లేదని తరతరాలుగా త్యాగాలు చేసి కమ్యూనిస్టు పార్టీ పేదలకోసం పనిచేసిందని అదే లక్ష్యంతో మనమంతా ముందుకు సాగాలని సమసమాజం తప్పనిసరి గా ఏదో ఒకరోజు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బాల్ నర్సింహ్మా,ఆనంద్ జీ,సిపిఎం నాయకులు వర్థం పర్వతాలు,ఆర్.శ్రీనివాస్,ఐద్వామహిళాసంఘం అద్యక్షురాలు కందికొండగీత ,ఎస్ యు సిఐ.ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్. పద్మ,,గుమ్మడి నర్సయ్య కూతురు ప్రొఫెసర్ అనురాధ, ప్రజాపంథ నాయకులు కృష్ణ ,బయోపిక్ డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే,డాక్టర్ నూర్జహాన్,కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి,నాగవరం బాల్ రాం ,డాక్టర్ రామ్ కిషన్ ,సమన్వయ కర్తలు వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్ కల్వకోలు మద్దిలేటి పి.వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న,ముచ్చర్ల దినకర్,వెంకటపతి గుడిపల్లి నర్సింహ్మా రెడ్డి , కాశీదాసు, ఆర్కల రాజేష్,విష్ణుమూర్తి గాయకుడు సత్తార్,గుడిపల్లి నిరంజన్ ,సి.భాస్కర్ రావు కుటుంబ సభ్యులు వెంకటేష్ చంద్రకళ, కవిత, ఫస్టియోద్దీన్,గౌస్ ,తదితరు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం

## - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు





**లింగాల, మేజర్ న్యూస్:** పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని అంబటిపల్లి, లింగాల, సూరాపురం, ధారారం తదితర గ్రామాలలోని రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరం వంటిదని అన్నారు. ఈ పథకం పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, సబ్సిడీ సిలిండర్లు, రైతు రుణమాఫీ, సన్నబియ్యం,రేషన్ కార్డులను అర్హులైన వారికి అందజేస్తామన్నారు. పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందని అన్నారు.పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండలరావు, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, లింగాల టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, టౌన్ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు, సర్రం రాజు హరితేజ గౌడ్ యాదయ్య మల్లయ్య , శ్రీశైలం ఎమ్మార్ఐ సీతారాం నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీతారాం, ఆర్ఐఅనిల్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు పాస్సవడం వెనుక ఎంపీ డీకే.అరుణ కృషి చాలా కీలకం

## - మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, - మా బాధలు తీర్చిన అరుణకు రుణపడిన వక్ఫ్ బాధితులు.



**గద్వాల్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా మాట్లాడుతూ వక్ఫ్ చట్టం చారిత్మక బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడం తో ముస్లిం సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ లో ముస్లిం సమాజం తరుపున నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ వక్స్ బిల్లు క్రమబద్ధీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి, ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుంది. జేపీసీ కమిటీమెంబర్‌గా ఉన్న బిజెపి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ ఉండటంతో తెలంగాణలో ఉన్న బొడుప్పల్‌లో 8 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వారికి ధన్యవాదాలు అని తెలిపారు. అజ్మీర్ దర్గా సజ్జద్ ,నసిరుద్దీన్ చిస్థి వక్స్ బిల్లు కు మద్దతు తెలిపారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా పేద ముస్లిం ల ప్రయోజనాలను దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర విపక్షాలు దేశములో అస్థిరతను సృష్టించడానికి ప్రయత్నించినా ,బీజేపీ పై మోడీ పైన విషం చిమ్మిన మైనార్టీ వర్గాలు వక్ఫ్ సవరణ బిల్లును స్వాగతించాయి. ఈ విషయాలను ప్రజలోకి తీసుక వెళ్ళాలి అని అన్నారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ సబ్యుడు బండల వెంకట రాములు,జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, అసిఫ్,అత్వర్ రహిమాన్, బిజెపి నాయకులు డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
6 ఏప్రిల్ 2025

## ఘనంగా కోదండ రామస్వామి రథోత్సవ కార్యక్రమం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శుక్రవారం సప్తమి రోజు సీతారాముల కల్యాణం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. వెంకటాపూర్ గ్రామ వాస్తవ్యులు తెలిపిన వివరాల ప్రకారం సప్తమి రోజు అనేది రాజుల వారు ఆ దేవాలయం కట్టిన తర్వాత సప్తమిరోజు సీతారాముల కళ్యాణం జరుపబడినది. కావున అదే ఆచార ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి సప్తమి రోజే సీతారాముల కళ్యాణం కోదండరామస్వామి దేవాలయంలో ఆనవాయితీగా గ్రామస్తులు జరుపుతున్నారు. అదే ఆచారం ప్రకారం స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించుకొని మరుసటి రోజు అనగా శనివారం స్వామివారిని పూల వ్రతంలో గ్రామంలో వీది వీధి గా ఎంతో వైభోగంగా భజన పాటలతో, కోలాటాలతో బొడ్డెమ్మలతో, చిన్నారుల నృత్యాలతో కన్నుల పండుగగా స్వామివారిని ఊరేగించడం జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాముల వారి కళ్యాణం కోసం ముస్తాబైన ఆలయాలు



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముల వారి కల్యాణం కోసం శనివారం ఆలయాలు ముస్తాబయ్యాయి. పంజుగుల గ్రామంలో రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు గణేష్ తెలిపారు, కళ్యాణం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని గణేష్ తెలిపారు, గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా రాముల వారి కళ్యాణం కోసం పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు గణేష్ పేర్కొన్నారు.

## వర్గీకరణ విజయోత్సవ ర్యాలీలో డప్పు కొట్టిన డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు



**అచ్చంపేట మేజం న్యూస్:** దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జన్మదిన సందర్భంగా శనివారం ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ అచ్చంపేట పట్టణంలో నిర్వహించారు. నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅడ్వకేట్ ప్రజల శ్రీనివాసులు డప్పు కొట్టి నాయకులు ,కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట స్ఫూర్తి వలన వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజానికి, మాదిగ ఉప కులాలకు అందుతాయని వారు అన్నారు.

## బూరుగుపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** ఎన్ఆర్ఈజీ ఎస్ మంజూరైన 10 లక్షల నిధుల నుండి మండలంలో ఉన్న బూరుగుపల్లి గ్రామపంచాయతీ లోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నారాయణపేట ఎమ్మెల్యే కృషి వల్ల మండలంలో ఉన్న ప్రతి గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము నాయక్, రవి నాయక్, పి .శేఖర్, ఎల్లా గౌడ్, రామస్వామి, సుధాకర్ రెడ్డి, వడ్డే నారాయణ,వెంకటయ్య ,కుమార్ శ్రీనివాసులు, ఖాజా, మధుసూదన్ రెడ్డి, సత్యయ్య, రాఘవరెడ్డి,కేశవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- 38వ జాతర మహోత్సవం - తేది 5 శనివారం నుంచి 9 బుధవారం వరకు ఉత్సవాలు**

**- నేడు ఉదయం రుక్మిణి, సత్యదేవి సమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం**









**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని కున్సి లో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి 38 వ జాతర మహోత్సవం పురస్కరించుకొని శనివారం నుంచి వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు శ్రీకాంతాచారి, కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం శనివారం ఉదయం పవిత్రమైన కృష్ణ నదిలో స్వామివారికి గంగా స్నానం , పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, ఆరాధనలు, సుదర్శన్ హోమం కార్యక్రమాలు, తేదీ 6 ఆదివారము శ్రీరామనవమి పర్వదినం తెల్లవారుజామున ప్రభోత్సవం, గ్రామ ప్రజలు, భక్తులు స్వామివారికి అఖండ జ్యోతులు సమర్పణ, రుక్మిణి , సత్యదేవి సమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 4 గంటలకు సందెప్ప రాళ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తేదీ 7 సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారి మహారథోత్సవం , సాయంత్రం పాల ఉట్లు ,రాత్రి అఖండ భజన సంకీర్తన కార్యక్రమాలు, తేదీ 8 మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ఉదయం 9 గంటలకు ఎద్దుల బండ్ల గిరక పోటీలు ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 5 శనివారం నుంచి తేది 9 బుధవారం వరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు , జాతరకు విచ్చేసి భక్తులకు అన్నప్రసాదాలు, అఖండ భజన కార్యక్రమాలు, నేరడగం పంచమ సిద్దలింగ మహాస్వామి, గురుమూర్తి శివచార్య మాహస్వాములు సంస్థాన హిరేమఠం కడచూర్, క్షీరలింగమహాస్వామి చేగుంట స్వాముల వారి సానిధ్యంలో 5 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించునున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, పూజారి పేర్కొన్నారు. స్వామి వారి మహోత్సవాలకు సరిహద్దు కర్ణాటక, యద్గిర్, రాయచూర్ ,మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి విచ్చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి, దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి శ్రీకాంతాచారి,కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## పాత బజార్ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మండల పూజ లో పాల్గొని అన్న ప్రసాదం వితరణ చేసిన మాజీ మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ పాతబజార్ వీరాంజనేయ స్వామి దేవస్థానం పునర్ణిర్మానం లో భాగంగా 45 రోజులు మండల పూజ, గణపతి హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గుడి పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడం జరిగింది. ఈ సందర్భంగా పూజ కార్యక్రమం లో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి ని ఆలయ నిర్వాహకులు సన్మానించారు, అన్న ప్రసాద వితరణ చేసి భక్తుల తో పాటు స్వీకరించడం జరిగింది ఆలయ నిర్వాహకులు నీలస్వామి, ఎర్రశ్రీను, గోనూరు వెంకటయ్య, బాలస్వామి, సూర్యావంశం గిరి, మెహన్, సునీల్ వాల్మీకి, శివ లక్ష్మణ్ గౌడ్, బాలరాజు, రాజు, రవి, జస్వంత్ వాల్మీకి, ఇమ్రాన్, మునికుమార్, అలీం మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

# మే 7న హైందవ భక్తి కళా సమ్మేళనం

**- అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామీజీ**







**పాలమూరు మేజర్ న్యూస్ :** సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి లక్ష్యంతో మే 7వ తేదీన హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహించనున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామీజీ తెలిపారు. శనివారం మహబూబ్నగర్ జిల్లాలోని మన్యంకొండ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన భజన కళాబృందం గురువులు, ప్రతినిధుల హరినామ సంకీర్తన లో విజయ శంకర స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవాలయం మాదిరిగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం సన్నిధి లో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేల సంఖ్యలో జానపద, భజన కళాబృందాలు, కళాకారులు ఉన్నారని హరినామ సంకీర్తనలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. భజన గురువులకు, గుర్తింపు కార్డులు ఇచ్చి, కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు, దేవదాయ శాఖ ముందుకు రావాలని కోరారు. మే 7న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న హైందవభక్త కళా సమ్మేళనంలో భజన కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల కళాకారులు రెండు గంటలపాటు ఆలపించిన భక్తి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. హరి నామ సంకీర్తన అనంతరం మన్నెంకొండ వెంకటేశ్వర స్వామిని దర్శించి పూజలు చేసి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మధుసూదన్ చారి హరినామా సంకీర్తనలో పాల్గొన్న భజన గురువులను ప్రత్యేకంగా అభినందించారు. ఆయా ప్రత్యేక దినాలు, ఉత్సవాలను పురస్కరించుకొని ,మన్నెంకొండ దేవాలయంలో జరిపే పూజా కార్యక్రమాల సందర్భంగా భజన గురువులు పాల్గొని హనుమద్దాసుని సంకీర్తన చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో హిందూ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ ప్రతినిధి మల్లికా వల్లభ, జై భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం ఆదర్శప్రాయుడు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** బాబు జగ్జీవన్ రా%శీ% ఆదర్శప్రాయుడ నీ అలాంటి నాయకులని భారత ప్రజలు ఏనాడు మరువలేరని మాజీ శాంతి భాయ్ తెలిపారు. జగ్జీవన్ రా%శీ% జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో అయినా గ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ. టి పి సి సి ఆర్గనైజర్ ఈ రాములు. డిసిసి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి. ముకుంద. పవన్. గోపాల్ . అనంతయ్య గుప్తా .పాండు. వేణు గౌడ్ .దీపక్. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయము వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.

## రేపు స్థానిక సమస్య లు పరిష్కరించాలని ధర్నా
### - సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్

**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పట్టణ స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 7న సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నామని సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్ అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సర్వే చేశామని, చాలా సమస్యలు తమ దృష్టిలోకి వచ్చాయని, వీరన్న పేట, దివిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ లో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజకుమార్, ప్రశాంత్, భరత్, ప్రవీణ్, పాండు, భాస్కర్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై నాగన్న



**దేవరకద్ర మేజర్ న్యూస్:** నేడు శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం సందర్భంగా పండుగ అవతరణంలో ప్రజలందరూ కూడా ప్రశాంతంగా పండుగ వాతావరణం జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి పండుగ వేడుకలను కొనసాగించుకుని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని. నేడు స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు సమక్షంలో పిసి మీటింగ్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించడం జరిగిందని ప్రతి ఏరియా సర్కిల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసు వారికి సహకరించాలని. దేవరకద్ర ఎస్సై నాగన్న తెలియజేశారు.

## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి దాతగా కారణం రాజు గురు స్వామి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి దేవరకద్ర పట్టణ వాస్తవ్యులు అయ్యప్ప భక్తులు గురుస్వామి శ్రీ కరణం లక్ష్మీకాంత రావు.కరణం రాజు. గురుస్వామి. దంపతులు ఆలయ నిర్మాణం లో భాగంగా గర్భాలయ పిల్లర్ దాతగా రూ' 2,51,116/- . రెండు లక్షల యాభై ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు. విరాళాన్ని ప్రకటించి అయ్యప్ప సేవాసమితి సభ్యులకు అందజేశారు. అయ్యప్ప సేవాసమితి సభ్యులు శ్రీ జోషి గోపాలకృష్ణ. గురుస్వామి, ధూపం నాగరాజు, బలిజ లింగేశ్వర్, పొగాకు అనీల్ కుమార్, లక్ష్మీ నారాయణ యాదవ్ గార్లు వారికి ధన్యవాదములు తెలియజేశారు

# ప్రారంభమైన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు
### - నేడు సీతారాముల కల్యాణోత్సవం






**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం ధ్వజారోహణం, పతాకావిష్కరణ, అబిషేకం, అలంకరణ, సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు బ్యాండు మేళాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాలను కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు సీతారాములు మాస కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం మహా నివేదన, మహా నీరాజనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. కల్యాణోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, మాజీ ఎంపి పోతుగంటి రాములు దంపతులు హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అంతకముందు వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ డేరం రామశర్మ. ఈవో స్వర్గం ఆంజనేయులు కేవీఎన్ రెడ్డి, పోతుగంటి రాములు దంపతులకు శాలువతో సన్మానించారు. రాత్రికి ప్రదోషరాజోపచారములు, ఎదురుకోళ్లు, పల్లకిసేవా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అదేవిదంగా నేడు స్వామి వారి మహా కల్యాణోత్సవాన్ని మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని ఆయన కోరారు. సిరసనగండ్లకు చెందిన వెంకటరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ డేరం మల్లికార్జునశర్మ, తహసీల్దార్ అద్దంకి సునిత దంపతులు, కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, అచ్చంపేట, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్. పీఏసీఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్యగౌడ్, సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిలివేరు శ్రీను, డాక్టర్ చిలువేరు సత్యం, జేసీబీ వెంకటయ్యగౌడ్, నర్సింహరెడ్డి, కళ్లు సురేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ ఆర్చకులు డేరం మురళీదర్ శర్మ, డేరం లక్ష్మణశర్మ, సీతయ్య శర్మ, గోపిశర్మ, వేణుశర్మ, రఘు శర్మ, కోదండరామ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

**నేడు పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు..** నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం స్వామి వారి మహా కల్యాణోత్సవాన్ని ఆలయ చైర్మన్, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచే కాకుండా రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి స్వామివారి కల్యాణానికి భక్తులు వేలాదిగా తరలి రానుండడంతో ఆలయ చైర్మన్, ఈవో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు చలువ పందిళ్లు వేయడంతో పాటు కూలర్లు, తాగునీటి వసతి కల్పించనున్నారు. ఆలయాన్ని మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథులుగా హాజరై పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి ప్రభుత్వ లాంచనాలతో కల్యాణోత్సవం జరుపనున్నారు. మంత్రితో పాటు నాగర్కర్నూల్ ఎం పీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్, ప్రజాప్రతినిదులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు హాజరుకాన ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం కల్వకుర్తి, దేవరకొండ, ఇబ్రహీంపట్నం, అచ్చంపేట డిపోల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపనుంది. భక్తులకు అన్ని సౌకర్యాలు కలల్పిస్తున్నట ని ఆలయ చైర్మన్ డేరం రామశర్మ. ఈవో స్వర్గం ఆంజనేయులు తెలిపారు. భక్తులు సహకరించాలి. సీతారాముల బ్రహ్మోత్సవాలకు పోలీసులకు భక్తులు సహకరించాలని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ శంషోద్దీన్ కోరారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్సీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇద్దరు డీఎస్పీలు, 4 గురు సీఐలు, 17 మంది ఎస్ఐలతో పాటు 327 మంది పోలీస్ ఫోర్స్ బందోబస్తులో పాల్గొంటారని పేర్కొన్నారు. 350 మంది బందోబస్తుతో పాటు 35 సీసీ కెమరాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు : రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్

**లింగాల మేజర్ న్యూస్ :** శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబయింది. నేడు జరగబోయే కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా జరపడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు. ప్రతి సంవత్సరము ఈ ఉత్సవాలలో భాగంగా 11 రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. దేవాలయంలో పెయింటింగ్ రంగురంగుల దీపాలంకరణలతో అందంగా అలంకరించారు. కళ్యాణ మహోత్సవానికి హాజరు కాబోయే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాటాకులతో, కానుగాకులతో సెలవు పందిళ్లు వేశారు. అంతేకాకుండా షామియానాలను కూడా దేవాలయ ప్రాంగణం వేశారు. భక్తులకు వేసవి తాపం లేకుండా తాగునీటి వసతి కూడా ఏర్పాటు చేశారు. అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో నేడు ఉదయం 11:30 గంటలకు వేదమంత్రాల మంత్రోచ్ఛాల మధ్య సీతారాముల కళ్యాణం జరుగుతుందని ఆలయ అర్చకులు దారూరి రామాచార్యులు తెలిపారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్‌లో బీసీల స్థానం ఎక్కడ
### - బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీసీలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కడం లేదని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల విషయంలో ఇప్పటివరకు బీసీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తీవ్ర అన్యాయమే జరిగిందని ఆయన అన్నారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి చూసుకుంటే చిన్నారెడ్డి, శివసేనారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కెవిన్ రెడ్డి,ఏపీ జితేందర్ రెడ్డి, జగదీశ్వర్ రావు, గుర్నాథ్ రెడ్డి నిన్ననే ఇంకో కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతకు స్వీకరించిన సీత దయాకర్ రెడ్డి ఇలా చూసుకుంటూ పోతే మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షునిగా కూడా మధుసూదన్ రెడ్డి ఉండడం ఈరోజు తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏపీ మిథున్ రెడ్డి ఎన్నిక కావడం కావడం కొసమెరుపు...ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీసీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అనడంలో ఎలాంటి సందేహమే లేదు..ఈ ఉమ్మడి జిల్లాలో బీసీలు దాదాపు 65% దాకా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులలో ఇంతటి అవమానాన్ని చేయడం బీసీలు జీర్ణించుకోలేకపోతున్నారని శ్రీనివాస్ సాగర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా మంది బీసీలకు కాస్త అయిన న్యాయం జరుగుతుందని భావించిన బీసీ సమాజానికి అన్యాయమే జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇలాగే బీసీల పట్ల వ్యతిరేకంగా ముందుకెళ్తే భవిష్యత్తులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవడంతోపాటు త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలందరూ సిద్ధమౌతమని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, నవీన్ గౌడ్, భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జాతర కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగజీవన్ రావు భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జాతర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బహుజన జాతులను చైతన్యం చేయడానికి మహనీయుల ఆశయాలను నెరవేర్చడానికి పూలేఅంబేద్కర్ జాతర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ జాతరను మేధావులు, కవులు, కళాకారులచే సంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాట ధూమ్‌ధాం కార్యక్రమాలతో మహనీయుల జయంతులను నిర్వహించడానికి జాతర పండుగ వాతావరణం నెలకొల్పే విధంగా నిర్వహించబడుతుందని అన్నారు. ముఖ్యవక్తల ప్రసంగాలు, ఆటపాటలతో కార్యక్రమాలు అంబేద్కర్ జాతర నిర్వహిస్తున్నామని దీనికి దళిత మేధావులు దళిత ఉద్యోగస్తులు దళిత కవులు కళాకారులు ఈనెల 23వ తేదీ నాడు జిల్లాలో పూలే అంబేద్కర్ జాతర జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతర కమిటీ అధ్యక్షులుగా కొత్తపల్లి శివప్రసాద్ ,ప్రధాన కార్యదర్శిగా అంతటి కాశన్న,జెట్టి చిన్న వెంకటేష్ ఉపాధ్యక్షులు, కోశాధికారి,సహాయ కార్యదర్శులు ,ప్రచార కార్యదర్శులు, గౌరవఅధ్యక్షులు, ముఖ్యసలహాదారులు, కార్యవర్గ సభ్యులు తదితరులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## పూలే విగ్రహావిష్కరణలో మత్స్యకారులు ముందుండాలి

### మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల ఆల్లోజీ



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ముదిరాజు కులస్తుడైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవంలో మత్స్యకారులు ముందు ఎండి విజయవంతం చేయాలని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ కోరారు. మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయా గ్రామాల మత్స్యకార సహకార సంఘాల నాయకులతో మాట్లాడుతూ సొసైటీల్లో ఉన్న ప్రతి సభ్యుడు ఈనెల 9న పూలే విగ్రహా ఆవిష్కరణకు హాజరై మన నివాళ్ల అర్పించాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తమ జీవితాలను ధారబోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని రాబోయ్యే తరాలకు తెలిపి స్ఫూర్తి రగిలిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దళిత బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన మహానీయుడి విగ్రహా అవిష్కరణను పల్లె పల్లెలో పండుగలా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మస్కూరి బంగారయ్య, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ గూడ కాశన్న, ఆయా గ్రామాల సొసైటీల నాయకులు ప్యాట శంకర్, కంపిండ్ల శ్రీశైలం, మార్కెండయ్య, ఈర్ల శ్రీకాంత్, రాగి సత్యనారాయణ, గంగారం శ్రీను. స్వామి, సిద్ధుల శివ, నరసింహ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## దళిత వాడకు ఆనుకోనున్న ముళ్ళకంపలను తొలగించాలి

## దళితులకు అంబేద్కర్ అభయస్తం 12 లక్షల లోన్ ఇవ్వాలి

### కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోని చిన్నముదునూరు గ్రామంలో శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ దళితవాడకు ఆనుకోనున్న పిచ్చి మొక్కలు కంపతార చెట్లు ఉండడం వలన దళితుల ఇల్లులకు పాములు అడవి పందులు విషెస్వరూపాలు వస్తున్నాయని ఈ విషయాన్ని మండల అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు దళితవాడలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని రాత్రి వేళలో ప్రజలకు ఇబ్బందుకరంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు దళితులకు స్మశాన వాటిక 12 35 జీవో ప్రకారం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల హామీ ప్రకటించి ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంతటి హరీష్ అఖిల్ రమేష్ మల్లేష్ విజయ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ - చలో అచ్చంపేట ర్యాలీకి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### - ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ
### - ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్రత సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య అన్నారు. శనివారం భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఎంఆర్పిఎస్ ఎన్నో ఏళ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఏబిసిడి వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ హలో మాదిగ చలో అచ్చంపేట కార్యక్రమానికి లింగాల మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీగా తరలి వెళ్లారు. లింగాలలోని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. రాజ్యాంగ ప్రదాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలనే సంకల్పంతో మందకృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంఆర్పిఎస్ స్థాపించి మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని ధర్మపోరాటం ఫలించింది అన్నారు. పేదలకు న్యాయం జరగాలి ప్రభుత్వ ఫలాలు అందరికి అందాలనే లక్ష్యసాధనలో మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల అలుపెరుగని సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే ఎమ్మార్పీఎస్ కల సహకారమైందని అన్నారు. అనంతరం డప్పుల దరువుల మధ్య ఎంఆర్పిఎస్ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి అచ్చంపేట ర్యాలీ లో పాల్గొనడానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షులు పాప కంటి బాబు, ఈశ్వర్, అశోక్ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి బీ.సీ,ఈ.బి.సి యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోండి

### - నాగర్ కర్నూల్ జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నాగర్ కర్నూలు జిల్లాలోని బి.సి, అత్యంత వెనుకబడిన తరగతుల ఈ.బీ.సీ నిరుద్యోగ యువతీ, యువకులు వివిధ రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు సద్వినియోగం చేసుకునేలా విరివిగా దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శనివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో బిసి అత్యంత వెనుకబడిన తరగతుల ఈ బీసీ కులాల యువతి, యువకుల వారికి బీసీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లా, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై బీసీ, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో %ష్ట్రజూం:૭/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని కోరారు. ఆన్ లైన్ లో దరఖాస్తులకు ఆధార్, రేషన్ కార్డు, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో జత చేసి అందజేయాలని కోరారు. రవాణా వాహనాల యూనిట్ల కు దరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరన్? ధృవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి 1,50,000 ల రూపాయల లోపు మరియు మున్సిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయలలోపు ఉండాలని తెలిపారు. రూ.50 వేలలోపు యూనిట్లకు వంద శాతం, లక్ష లోపు యూనిట్లకు 90 శాతం, రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం, నాలుగు లక్షల లోపు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ అందజేస్తారని పేర్కొన్నారు. యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారన్నారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10,000 మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా, కేవలం 2000 మంది మాత్రమే తమ దరఖాస్తుల ప్రింటెడ్ హార్డ్ కాపీలను అందజేశారని, మిగిలిన వారందరూ కూడా ఆన్లైన్ అప్లికేషన్ ప్రింటెడ్ కాపీలను తప్పనిసరిగా ఆయా కార్యాలయాల్లో అందజేయాలని ఆయన కోరారు. ఆసక్తి ఉన్న బిసి, ఈబీసీ వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శనివారం పత్రికా ప్రకటనలో కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన బాబు జగ్జీవన్ రామ్

### - అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనంలో వీసీ కాన్ఫరెన్స్ హాల్లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకలకు అతిథిగా అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఎన్ చంద్ర కిరణ్ హాజరైన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చంద్ర కిరణ్ మాట్లాడుతూ ,బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లో 1908,ఏప్రిల్ 5 న జన్మించారాని,అణగారిన వర్గాల కోసమే కాకుండా భారతదేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసము అహర్నిశలు శ్రమించారాని, అతి తిన్న వయసులో కేంద్రమంత్రి అయ్యారని, మొదటి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి కార్మిక లోకానికి దేవుడయ్యారని అన్నారు. ముఖ్య వక్త డాక్టర్ భూమయ్య మాట్లాడుతూ ,దాదాపు 40 సంవత్సరాలు పైగా పార్లమెంటు సభ్యుడిగా కొనసాగారాని, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బంగ్లాదేశ్ విముక్తి కలిగించాలని, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి హరిత విప్లవానికి నాంది పలికారని, 1979లో ఉప ప్రధానిగా చేశారని, ప్రధాని పదవికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కేవలం కుల వ్యవస్థ కారణం గా ఆయన ప్రధాని పదవిని చేపట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సభా నిర్వాహకులు డాక్టర్ అర్జున్ కుమార్ ,ఫార్మసి ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ రవికాంత్ ,ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి ,పిఆర్ఓ డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ గాలన్న,డా శిలాస్ ,డాక్టర్ సిద్ధ రామ గౌడ్ , డాక్టర్ రాజశేఖర్ , డాక్టర్ రామరాజు ,బోధనేతర సంఘం అధ్యక్షులు రామ్మోహన్ ,సూర్య మనోహర్ రామేశ్వర్ శ్రీను రామకృష్ణ, నరేష్,జేఏసీ నాయకులు బత్తిన రామ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలో నీలహళ్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామాలయ దేవస్థానంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం జరుగుతున్న సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మను నేడు 11:00 గంటలకు స్వామివారి శోభాయాత్ర లో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు చిలుక మునెప్ప, బుల్లా వీరేష్, కొత్తపాలెం సవరప్ప, లోట్టి జయన్న నాయకులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రజలకు అండగా ప్రభుత్వ సంకల్పం
### కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎస్. సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామం పసుపుల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ద్వారా మరొక్కసారి నిరూపించుకున్నారు.ఈ సన్న బియ్యం పంపిణీ పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన ఆహారాన్ని తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ఈనాడు రుజువు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెలగొండి ఈరన్న,పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. రామకృష్ణారెడ్డి .పోలమోనీ రామకృష్ణ. జంగిడి ఆంజనేయులు.జంగిడి రవి. టెన్షన్ రఘు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** రుసుంపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది అని తెలిపారు.రానున్న రోజులలో మరిన్ని నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లతోపాటు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ రెడ్డి, భీమయ్య,యాదయ్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసిన రెవెన్యు అధికారులు



**కొత్తపల్లి :** అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను శనివారము కొత్తపల్లి మండల పరిధిలోని భూనీడు వాగు సమీపంలో ఇసుకను కొత్తపల్లి రెవెన్యూ అధికారులు మద్దూరు పోలీసులు కలిసి స్వాధీనం చేసుకున్నారు, స్వాధీనం చేసుకున్న ఇసుక సుమారు 10 ట్రాక్టర్లు ఉండవచ్చన్నారు.

## చైల్డ్ రైట్స్ కమిషనర్ సీతా దయాకర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్‌న్యూస్:** తెలంగాణ చైల్డ్ రైట్స్ కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన సీతా దయాకర్‌రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచి కొండన్న యాదవ్ దేశి నరసింహ యాదవ్ తిరుపతయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత




**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న సెల్ ఫోను సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి రేవల్లి మండలం చీరక పల్లి గ్రామానికి చెందిన దొడ్డ రాజు తన సెల్ ఫోను డిసెంబర్ 13వ తేదీన గోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!!
### ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో అలాగే పరిసర ప్రాంత ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి వెళ్లే సమయంలో మరియు షాపింగ్ చేసే సమయంలో, డబ్బులు ఎక్కువగా ఉండి బ్యాంకుకు తీసుకెళ్లే సమయంలో దొంగలు మన దగ్గరలో ఉండి ప్రజలను ఏమార్చి , ఏమరపాటుగా ఉన్నప్పుడు రెప్పపాటులో దొంగతనాలు చేస్తు పరారవుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట పోలీసులు కరపత్రాలు ద్వారా ఈరోజు జిల్లా కేంద్రంలో బ్యాంకుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, గోల్డ్ మార్కెట్ల వద్ద, షాపింగ్ మాల్ లో వద్ద, ఆర్డీఓ కార్యాలయం, బస్టాండ్ వద్ద, ప్రధాన చౌరస్తాల్లో కరపత్రాలను పంచుతూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది అని ఎస్సై తెలిపాటు. మీకు ఏటువంటి అనుమానం వచ్చిన లేదా అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100 లేదా. నారాయణపేట ఎస్.ఐ నంబర్ 8712670404 కాల్ చేయలని తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడులు: ఎస్సై కృష్ణంరాజు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూరు మండల శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఉట్కూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7700/ రూ., 6 సెల్ ఫోన్లు, 3 బైక్ లు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో నెల్లి మమ్మన్న(69) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000రూ,ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## ఎస్సీపీసీఆర్ చైర్ పర్సన్ కు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ గా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీత దయాకర్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం మండలంలోని మురహరి దొడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పర్ణాపురంలోని ఆమె నివాసంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, జిందాప్ప, గుండప్ప,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీతా దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోన రాజశేఖర్.



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ గా నియమితులైన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డిని శనివారం రోజు చిన్న చింతకుంట మండలం పర్ణాపురం గ్రామంలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించిన జి కె ఆర్ ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా దేవరకద్ర , మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన వంతు సహాకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ రెడ్డి,వడ్డేమాన్ మాజీ ఎంపీటీసీ శివకుమార్ , పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత
### ఎంఎల్ఏ కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోని పెద్దూరు గ్రామం సలుకూటి సులోచనమ్మ, గోపాల్ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కు వచ్చినది ఇట్టి చెక్కును వారి కుమారుడైన నారాయణ రెడ్డి కి మన ప్రియతమ నేత కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే ద్వారా ఈ యొక్క చెక్కును అందజేయడం జరిగినది ఎమ్మెల్యే కి బీరం బుచ్చిరెడ్డిపెద్దూరు గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## డాక్టర్ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి : గిర్ధవారి గోనెల శ్రీనివాసులు ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ధన్వాడ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. మండల గిర్ధవారి గోనెలా శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్ రామ్ 1908 సంవత్సరం ఏప్రిల్ 5 న బిహారి రాష్ట్రంలో జన్మించాడు. స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించడంతోపాటు ఉప ప్రధానిగా వ్యవహరించాడు. దేశానికి ఎంతో సేవ చేశారని పొగిడారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కలప్పా, మండల గిర్ధవరి గోనెల శ్రీనివాసులు ముదిరాజ్ సీనియర్ అసిస్టెంట్ అంజులమ్మ, టైపిస్ట్ విజయనిర్మల , జూనియర్ అయిస్టెంట్ రాజబాబు, నీరటి నరేష్, వెంకటయ్య రికార్డు అసిస్టెంట్ గజ్జి చంద్రయ్య,సురేష్, వెంకటేష్, అటెండర్లు మోహన్, మొగులయ్య, అంజమ్మ కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ప్రజాస్వామికులు. స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి, డా. బాబు జగ్జీవన్ రామ్‌ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. మాజీ ఉప ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటానికి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని, విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారని, మొదటి మంత్రివర్గంలో స్థానం సంపాదించి దేశానికీ సేవలు అందించారని అన్నారు. కరువు కోరల్లో చిక్కిన భారతావనికి వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని ఇటువంటి మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, వారి దేశానికి చేసిన సేవలని యువత, స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెకటర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డీసీఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, డీసీఆర్బీ, ఎస్బి, ఐటీకోర్, సీసీఎస్, క్లూస్ టీం, సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అర్ ఐ అమర్నాథ్ రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం బస్వరాజ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా , సంఘసంస్కర్త గా,దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ వకుల,చెన్నప్ప,మారెమ్మ, మహేష్ ,అశ్విని,మహేంద్ర ,రెవెన్యూ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మక్తల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మక్తల్ మాల మహానాడు సంఘం మండల



అధ్యక్షుడు బండారి బాలు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఆ గొప్ప యోధుడికి నమస్సుమాంజలి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయన యొక్క సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బండారి మల్లేష్ బండారి రవి బండారి చెన్నప్ప బండారి ఉపేంద్ర బండారి బండారి మహదేవ్ ఎలిగండ్ల బాలప్ప శివ బండారి సాయి బండారి జగదీష్ బైని తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలకు పాటుపడుదాం..



**కోస్గి మేజర్ న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత పనిచేయాలని కోస్గి సింగల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ అన్నారు.శనివారం కోస్గి శివాజీ చౌరస్తాలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా కోస్గి పట్టణంలోని శివాజీ చౌక్‌లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో జగ్జీవన్ రామ్ సేవలు మారువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మేధావులు యువకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

### సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య

తెలకపల్లి మేజర్ న్యూస్ : తెలకపల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు 30 సంవత్సరాలు ఏకతాటిగా



పార్లమెంట్ మెంబర్ గా అరుదైన రికార్డును సృష్టించారని, అలాగే కేంద్ర మంత్రిగా అత్యధిక సంవత్సరాలు కొనసాగిన మహా గొప్ప నేతాన్ని తెలియజేశారు,బడు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడి, దేశవ్యాప్తంగా సమానత్వాన్ని తీసుకొచ్చారని తెలియజేశారు,ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ కావేరి, టీచర్ పర్వతాలు,కొమ్ము ఆనంద్,బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు రెడ్డపాకుల మహేష్, మల్లేష్ బాబు, గుగ్గిళ్ళ ప్రకాష్,రాము,కొమ్ము ఎల్లస్వామి, ఖురుషద్, బాలస్వామి, ఫరీద్ ,శివాజీ, శివశంకర్,సురేష్ తెలకపల్లి మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి బాబు జగ్జీవన్ రావు

**బిజినపల్లి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కర్షక, కార్మికుల హక్కుల కోసం ఉద్యమం చేసిన బడుగుల పక్షపాతి బాబు జగ్జీవన్ రావు అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె



రాములు, దళిత బహుజన సంఘం నాయకుడు మొల్లర మహేందర్ అన్నారు. మండల కేం ద్రంలోని బాబు జగ్జీవన్ రావు కాంస్య విగ్రహానికి శనివారం 117వ జయంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడారు. 40 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా, ఉపప్రధానిగా ఆనగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అవ్యవస్థీకృత కార్మికుల హక్కుల కోసం అహర్నిషలు పోరాటం చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యం లో బాబు జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, బీసీ సంఘం కార్యదర్శి బాలలక్ష్మయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు, మాజీ సర్పంచ్ గంగనమోని తిరుపతయ్య, శంకర్, తమ్మడి వెంకటయ్య, మంగి విల్సన్, మంగి రాజు, మాన్యానాయక్, దాసర్ల వెంకటస్వామి, లేట్ల వెంకట్, కరిగళ్ల దశరథం, నరిగే ఊశన్న, శివ, మిద్దె మన్నెం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని



తాహసిల్దార్ కార్యాలయం, తెలుగు తల్లి విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పర్షపాకుల శేఖర్, జేఏసీ నాయకులు సదానందం గౌడ్, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్, యువ నాయకులు వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రావ్117వ జయంతి వేడుకలు

గోపాలపేట మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతిని శనివారం నాడు మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక



పాత్ర పోషించి బాబూజీగా ప్రసిద్ధి చెందారని పార్లమెంటులో 40 ఏళ్లు వివిధ మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగా వ్యవహరించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎండి మతిన్ ఎద్దుల గోపాల్ నాగరాజు కోదండం బాలరాజు రవి సుధాకర్ రావు వెంకటయ్య బాలస్వామి రవి ఎద్దుల సుధాకర్ తదితరులున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం. స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఎదురుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావుతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాస రావు,బిసి సంక్షేమ అధికారి సరోజ, ఎస్సీ సంక్షేమ అధికారి రమేష్ బాబు,డిపిఒ నాగేంద్రం,తహసీల్దార్ మల్లికార్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన సరిత, బి.ఎస్.కేశవ్, గంజిపేట్ శంకర్.




**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజలకోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర్య సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని బాబూ జాగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని సరిత అన్నారు.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సరిత మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడనీ ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని,ఆయన మార్గం ఎప్పటికీ మంచి జాతీయ నాయకుడిగా పార్లమెంట్ సభ్యులుగా కేంద్రమంత్రిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని.జీవితంలో ఎనలేని సేవలు అందించారని,ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదుల వేసిన గొప్ప సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ, ఆయా మండల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువత అధ్యక్షులు నీలకంఠ,నాయకులు కొల్లి నరసింహులు,ఎరుకలి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్,వెన్నచేడ్,రుసుం పల్లి గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు



జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధునిగా, తొలి కార్మిక శాఖ మంత్రిగా,ఉప ప్రధానమంత్రిగా కుల నిర్మూలన కోసం, సామాజిక సంస్కరణ ఉద్యమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పుల్లారెడ్డి,అనంత లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,చెన్నారెడ్డి,పులిందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బోరు కృష్ణయ్య, హస్నాబాద్ వెంకటయ్య, గుముడాల చెన్నయ్య,కొట్యానాయక్,కోస్గి తిరుపతయ్య,కొండారెడ్డి, వివేకానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం



**లింగాల, మేజర్ న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మాజీ సింగిల్ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను లింగాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. లింగాల గ్రామ సచివాలయంలో బాబు జగ్జీవన్ చిత్రపటానికి గంగినేని శ్రీనివాసరావు తో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన కులాల అభ్యున్నతే ధ్యేయంగా అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, సామాజిక కార్యకర్త బాలాజీ, తాలూకా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షు శంకర్ రాథోడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ, తరుణ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, కురువ శ్రీశైలం, హరితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి




**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ఇతర వివిధ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పిస్తూ ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ మహానేత కుల రైతు సమాజం కోసం, దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమన సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ ప్రభుత్వ అధికారులు మరియువివిధ పార్టీ నాయకులు ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర లో ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్ ఎస్సీ కమిటీ హాల్ దగ్గర శనివారం నాడు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జిగ్జివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో,దొబ్బలి అంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ. ఎంపీటీసీ జగన్మోహన్, కండక్టర్ చిన్న నర్సిములు, యు.రాజు, డి రామాంజనేయులు, బాలు, రామకృష్ణ, సత్యనారాయణ ,ప్రభాకర్, నాగరాజు, శ్రీను, రాము, హనుమంతు, నరేష్,మరియు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం వారు చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సంఘం ఆధ్వర్యంలో బాబు జిగ్జివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది బాబు జిగ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో,దొబ్బలి అంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ. ఎంపీటీసీ జగన్మోహన్, కండక్టర్ చిన్న నర్సిములు, యు.రాజు, డి రామాంజనేయులు, బాలు,రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర్, నాగరాజు, శ్రీను,రాము,హనుమంతు, నరేష్, మరియు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## నర్వ మండలంలో ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రోజు ఘననివాళులు అర్పించారు. తాసిల్దార్ మల్లారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆశాబి, మండల సర్వేర్ రంగయ్య, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, రికార్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఎండి పాషా, వెంకటయ్య ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** భారత స్వతంత్ర న మ ర యో ధు డు, రాజకీయ నాయకుడు భారతదేశంలో అనేక రకాలుగా సేవలందించిన బాబు జగ్జీవన్ రావు జయంతిని జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శనివారం శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్వేతా రాణి మాట్లాడుతూ... బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేశారని వారి పోరాట స్ఫూర్తిని మనం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేతా రాణి, స్కూల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయుడు ఉదయ్ రాజ్, ఉపాధ్యాయురాలు రజిత, సానియా, లీలావతి విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ డీజీపీని సన్మానించిన రాచాల బృందం - పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవడంపై డిజిపికి కృతజ్ఞతలు తెలిపిన రాచాల



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ డిజిపి డా.జితేందర్ ను బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో వారి బృందం ఘనంగా సన్మానించారు.ఈమేరకు శుక్రవారం వనపర్తి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమొక్క అందించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో విచారణ జరిపి ఆయనను జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసి, ఆ మరుసటి రోజే రాష్ట్ర డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారన్నారు.బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు మేరకు అవినీతి అధికారిపై చర్యలు తీసుకున్న డీజీపీకి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. డీజీపీని సన్మానించిన వారిలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అద్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, వడ్డె రాజు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ



**మహమ్మదాబాద్ మేజర్న్యూస్:** పేదల ప్రజల కడుపునింపేందుకే సన్న బియ్యంపంపిణీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.ఎం నారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలో గాదిర్యాల్ అన్న రెడ్డిపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కే.నారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని పేద ప్రజల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ టి రాములు, మాజీ ఎంపీపీ శాంతిరంగ్య, విష్ణువర్ధన్ రెడ్డి,ఈపవన్ కుమార్, ముకుందం గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారతదేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను ఆపాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహా



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** భారతదేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహా డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో భాస్కర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రపంచంలో ఎంతో గొప్ప నాయకుడని చెబుతున్నారని, అధిక సుంకాలను ఆపమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను అడిగే ధైర్యం మోడీకి ఎందుకు లేదన్నారు.ంొూ. 50 లక్షల డాలర్ల గోల్డ్ కార్డు కొంటేనే అమెరికాలో శాశ్వతంగా ఉండొచ్చు అని చెబుతున్నారని ఇండియా నుంచి అమెరికాకు వెళ్లిన భారతీయులకు ఇది ఎంతో భారమన్నారు. దేశంలో వచ్చే మార్చి వరకు వామపక్ష తీవ్రవాదం లేకుండా చేస్తామని అమిత్ షా చెబుతున్నారని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చత్తీస్గఢ్లో మావోయిస్టులను వేటాడి కాల్చివేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వేటిని పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 కి సిలిండర్, 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు మాఫీ పాక్షికంగానే అమనవుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. పూర్తిస్థాయిలో హామీలను అమలు చేయాలని, ప్రజల్లోవ్యతిరేకత పెరుగుతోందని చెబుతూ వస్తున్నామన్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుంటే మిత్ర పక్షమైనప్పటికీ సిపిఐ ఎంతో కాలంచూస్తూ ఊరు కోలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, మోష, రమేష్ అబ్రహం గోపాలకృష్ణ, రవీందర్, శ్రీహరి నరసింహ శెట్టి పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. శనివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాజిక ఉద్యమ నాయకుడు మాత్రమే కాక, భారత రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రజా ప్రతినిధిగా తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయనను ఆదర్శంగా యువత ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి పి. వి. శ్రావణ్ కుమార్, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఈ డి రామ్ లాల్ , ఎ ఎస్ డబ్ల్యూ వో శ్రీకర్ రెడ్డి,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల తో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తుందని చెప్పారు రాబోయే రోజుల్లో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అణగారిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.త్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ కులాల సమస్యలపై చర్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు జిల్లాలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పేరుతో భవనాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు.అంతేకాకుండా వనపర్తి లో నిర్మించిన టౌన్ హాల్ కు అంబేద్కర్ పేరు పెట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మన్సూర్ పల్లి, జంగం రెడ్డిపల్లి గ్రామాలలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉషన్న, బాలకిష్టయ్య, ఆశన్న, శంకరయ్య, కొండారెడ్డి, కోస్గి తిరుపతయ్య, గుముడాల చెన్నయ్య, తిరుపతయ్య, లక్ష్మారెడ్డి, దస్తయ్య, కోస్గి శ్రీనివాస్, గుజ్జ తిరుపతిరెడ్డి, హనుమంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**కోస్గి మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కోస్గి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం కలిశారు.హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కలిసి స్థానికంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగాలని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కోస్గి మండల యువజన కాంగ్రెస్ నాయకులు టెంట్ నర్సిములు తమ్ముడి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందించి వివాహానికి రావాలని కోరారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్,టెంట్ నర్సిములు తదితరులున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757